
# ట్రెజర్ హంట్




**విజయలక్ష్మీ రామకృష్ణన్**

కాంతమ్మగారింట్లో మధ్యాహ్నం భోజనాలు జరుగుతున్నాయి. కొడుకులు, కోడళ్లూ, కూతురూ భోంచేస్తుంటే కాంతమ్మ మనుమణ్ణి ఆడిస్తున్నది. చారు పోసుకుంటూ గోపాల్ తమ్ముడితో "గోవిందూ, ఏమేమి పట్టుకెళ్దాం, అన్నీ సర్దుకుందాం భోంచెయ్యగానే" అన్నాడు.

'అహ, అవన్నీం ఉడకదు. నీ లిస్టు నువ్వాలోచించుకో. ఇద్దరం వేరేగా పట్టుకెళ్దాం. ఎవరెక్కువ వస్తువులు తీసికెళ్తే వాళ్ళదీ ప్రయిజు" అన్నాడు గోవిందు. "తెలివేలేవోయ్, అట్లా సర్దితే బోలెడు డూప్లికేషన్. స్కూటరనుకున్నావా, కారనుకున్నావా, బండెడు సామాను వేసుకుపోవడానికి?" అన్నాడు అన్న. "కార్లో పడుతుందేమిటి బండెడు సామాను?" అన్నాడు తమ్ముడు.

కొడుకుల మాటలు విన్న కాంతమ్మ 'ఎక్కడికర్రా ప్రయాణం' అంది. "రాజకుమారులు వేట కెళ్తారట త్తయ్యా" అంది కోడలు వాణి. "పులిగోళ్ళు తెస్తే బాబు మెడలో వేద్దాం, లేకపోతే అందరం రేవు చేప లెండేద్దాం" అంది పాప మేనల్లుణ్ణి చూస్తూ. మధ్యాహ్నం మూడయిం దగ్గర్నుంచి తమ్ముణ్ణి తొందర చెయ్యసాగాడు గోపాల్.

గోవిందు విసుక్కుంటూ "అబ్బ వుండవోయ్, ఏం తొందర యింకా బోలెడు టైముంది" అన్నాడు. మాటా మాటా పెరిగితే, బొత్తిగా సమయం సందర్భం తెలియకుండా మొండికెత్తే తత్వం తమ్ముడిదని తెలిసి గోపాల్ కోపం అణచుకున్నాడు. మూడున్నరకు అన్నదమ్ములిద్దరూ స్కూటరెక్కి బెజవాడ రోడ్డుమీదున్న గాయత్రీ సర్వీసు స్టేషన్‌కు వెళ్ళారు.

వాళ్ళు వెళ్ళేప్పటికే ఆ పెట్రోలు బంకు దగ్గర చాలా కార్లు, మోటార్ సైకిళ్ళు, స్కూటర్లు వరసగా నిలబెట్టి వున్నాయి. గోపాల్ చిరాకు పడుతూ "చూడు ఎంత పెద్ద క్యూనో! స్నానం చేసినట్లా! మెరుగు పెట్టావు మెరుగు!" అన్నాడు తమ్ముడితో. ఆఫీసులోకెళ్లి సంతకం పెట్టి పోటీ కూపను తెచ్చి స్కూటరుకు వెనగ్గా అంటించాడు. ఇంతలో మైకు లోంచి వినబడింది "పోటీలో పాల్గొను వారందరూ వారి వారి వాహనాలను వరసగా రోడ్డుప్రక్క ఆపి తమ తమ స్థానాల్లో వుండవలెను, ఇంకొక పావు గంటలో మీకు పోటీ వివరాలు అందచేయబడును."

గోపాల్ స్కూటరు తీసుకొని క్యూ పాటించకుండా ఎక్కడో మధ్యలో కాస్తంత ఖాళీ కళ్ళబడితే అక్కడ కెళ్ళి నిలబడ్డాడు. ఆ తర్వాత ఐదు నిముషాలకు పోలీసు కానిస్టేబిల్స్ నలుగురు పోటీదార్లందరికీ ఏవో కాయితాలుపంచి పెట్టారు. చదివితే అవి "సూచనలు".

1. ఇవాళ శనివారం. చిన్న తరగతి విద్యార్థులకు సెలవురోజు. కనుక రోడ్ల మీద పిల్లలు, జాగ్రత్త.

2. పోటీ ఉత్సాహంలో ప్రమాదాలకు లోను గాకండి.

3. యాక్సిడెంట్ల విషయమై మిమ్మల్ని హెచ్చరించి యున్నాము. చదివి కాయితం జేబులో కుక్కాడు గోపాల్. తర్వాత ఐదు నిముషాలకు డి. యస్. పి. గారు చెక్ ఫారాల కట్టవిప్పి ప్రారంభోత్సవం చేసారు. ఒక్క చెక్ ఫారము, బందరులో పెట్రోలు బంకుల వివరాలు చూపే కాయితం పోటీలో పాల్గొనే వారందరికి పంచబడ్డాయి.

మళ్లీ మైకులో ఎవరో అరుస్తూ చెప్తున్నారు. "పోటీదారులు, వరసగా వెళ్ళవలసిన పెట్రోలు స్టేషన్ల వివరాలు మీ కిచ్చిన మేప్‌ద్వారా తెలుసుకొనగలరు. ఇంకొక ఐదు నిముషాల్లో మీకు మొదటి లిస్టు ఇవ్వబడుతుంది. దానిలో ఐదు వస్తువుల వివరాలు వుంటాయి. గాభరా పడకండి. అవన్నీ మీకు సులువుగా లభించేవే. ఆ ఐదు వస్తువులు తీసుకుని జవారు పేటలోని బృందావన మోటారు వర్క్సుకు వెళ్ళి చూపించి, అక్కడి పరిశీలకుని సంతకం మీ చెక్ ఫారమ్‌లో పెట్టించుకోండి. అక్కడమీకు రెండవ లిస్టు ఇవ్వబడుతుంది. అవి తీసుకుని మూడవ బంకుకు వెళ్ళండి. ఆవిధంగా నాలుగు పెట్రోలు బంకులలోను చెక్ ఫారంలో మార్కులు వేయించుకొనవలెను.

ఎక్కువ సామానులు సేకరించిన వారు, త్వరగా గమ్యం చేరుకున్నవారు వరుసగా బహుమతులు పొందగలరు. అంతిమ నిర్ణయం పోటీ నిర్వాహక సంఘం వారిదే. పోటీదార్లందరకూ శుభా కాంక్షలు"

సరిగ్గా నాలుగ్గంటలకు గంట గణగణ మ్రోగింది. డి. యస్. పి గారు సీలు వేసిన పేకెట్ విప్పి లిస్టు కాగితాలు తీసి స్వయంగా ఐదుగురికి ఇచ్చారు. తర్వాతెవరో వాటిని తీసుకుని అందరికి పంచారు. పెట్రోలు బంకు మేనేజరు అందరి చెక్ ఫారాల్లోను సంతకం చేసి టైము వేసి "ఇహ మీరు వెళ్ళొచ్చు, బెస్ట్ ఆఫ్ లక్" అంటూ సాగనంపారు. గోపాలు, గోవిందు లిస్టు చదివారు.

1. 1967 సంవత్సరపు కేలండరు.
2. రెండాకులు వున్న గులాబి పువ్వు.
3. "చిటపట చినుకులు పడుతూ వుంటే, చెలికాడే సరసన వుంటే"— యీ పాట ఏ చిత్రంలోదో, ఆ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన నటిబొమ్మ.
4. జింజర్.
5. పెట్రోలు బిల్లు 1 లీటరుకు (యీ రోజు తేదీ వుండాలి.)

ఒక్కసారి అన్ని కార్లు, స్కూటర్లు బయలుదేరిన చప్పుడు. రెండు కార్లు పెట్రోలు పోయించుకోడానికి బంకుకు పోయి నిలబడ్డాయి. వరసగా పెట్రోలు కోసం క్యూ ఏర్పడింది. చిల్లర వున్న వాళ్ళు త్వరగా తెమిలి వెళ్తున్నారు. చిల్లర కోసం ఒకకారు నిలబడిపోయింది. వెనక కార్లు హారన్ చేస్తున్నాయి అదే పనిగా. విధిలేక ఆ కారు ముందుకెళ్ళి ప్రక్కగా ఆగి చిల్లర కోసం ఎదురు చూస్తోంది. కారు కలాయనతో తోడుకు వచ్చిన పెద్దమనిషి "పోనీ సాయంత్రం వచ్చి తీసుకుందాం చిల్లర" అన్నాడు. కారు ఓనర్ "ఈ బంకులో మనకి కౌంట్ లేదే, సాయంత్రం వస్తే గుర్తుపడతాడా" అన్నాడు. గోవిందు క్యూ చూసి దడుసుకుని "అన్నయ్యా మనం యింటికెళ్దాం. తక్కిన సామాన్లు తెచ్చుకుని తర్వాత పెట్రోలు పోయించుకుందాం" అన్నాడు.

సలహా బాగుందని స్కూటర్ స్టార్టు చేశాడు గోపాల్. "శాస్త్రి అప్పు, శాస్త్రి ఆపు" అంటూ అరిచాడు గోవిందు దారిలో. స్కూటర్ దిగి మాధవరావు సోడాదుకాణం దగ్గరకెళ్ళి "జింజర్ వుందా మాధవరావ్" అన్నాడు గోవిందు. "లేదు బాబూ, గోల్డు స్పాట్ కావాలా ?" అన్నాడు మాధవరావు. "పద వెళ్దాం" అన్నాడు తమ్ముడు. అనవసరంగా ఐదు నిముషాలు వేస్టు చేశావు" అని విసుక్కున్నాడు అన్న. ఇద్దరూ ఇల్లు చేరి హాల్లోకి వస్తూనే "కాలండరు, కాలండరు" అని అరిచారు. "అదేం గోడమీద, అరుస్తారు దేనికి" అంది చెల్లెలు. "ఇదికాదు నిరుటిది" అన్నాడు గోపాల్. "అవెక్కడున్నాయ్ ? లక్ష్మిని, వెంకటేశ్వర్లవారిని చింపి అత్తయ్య ఫ్రేము కట్టించారు. తక్కినవి బాబుగాడికి ఆడుకోడానికిస్తే అన్నీ చింపేశాడు" అంది వాణి. పాప "పెద్దన్నయ్యా నువ్వు డైరీ వ్రాస్తావుగా, నిరుటి డైరీలో చూడు ముందిస్తాడు కేలండర్" అంది.

గోపాల్ లోపలకెళ్ళి పాత డైరీ లోంచి ఓ కాయితం చించి జేబులో పెట్టుకున్నాడు. "చిటపట చినుకులు" ఏ సినిమాలోది అన్నాడు గోపాల్, "ఆత్మబలం", "అనురాగం", "అంతస్తులు"–తలా ఒక మాటా అన్నారు. గోపాల్‌కు ఒళ్ళుమండింది. "వచ్చిన సినిమాకల్లా వెడ్తారు యింటిల్లపాదీ, ఎందుకూదండగ" అన్నాడు. వాణి పాత సినిమా పత్రిక లున్నాయి పట్టికెళ్ళండి. కాంచనో జమునో అయివుంటుంది. అక్కడికెళ్తే అదే తెలుస్తుంది. కావలసిన పేజి చింపుకుందురుగాని" అంది. లిస్టు చూచి అల్లం ముక్క తెచ్చిచ్చింది మరిదికి.

"హారినీ జింజర్ అంటే అల్లం కాదూ, ఇందాక మాధవరావుకొట్టు జింజర్ బాటిల్ కొనేవాళ్ళమే !" అన్నాడు గోవిందు. "గులాబి పువ్వుఎట్లా" అన్నాడు గోపాల్. "మనింట్లో లేదే. అంది వాణి. "గులాబి చెట్లు పెంచరు, అడ్డమయినగడ్డి పెంచుతారు" అన్నాడు గోపాల్. "అస్తమానం అయిన దానికి కానిదానికి విసుక్కునే వాళ్ళుండే యింట్లో గులాబి పూలెట్లా పూస్తాయి ? గడ్డే మొలుస్తుంది" అంది వాణి భర్త వంక కొరకొరా చూస్తూ. అన్నా వదినలు వాదనలోదిగే ప్రమాదం గుర్తించిన పాప "దారిలో మా ఫ్రెండు సుజాతా వాళ్ళింట్లో వున్నాయి రోజెస్. వెళ్ళి కోసుకోండి" అంది. అన్నదమ్ములు బయలుదేరి పెట్రోలుబంకుకెళ్ళి పెట్రోలు పోయించుకుని బిల్లు జేబులో పెట్టుకుని సుజాత యింటికెళ్ళారు. ఇంటి ముందు గులాబిచెట్లు పచ్చగా వున్నాయే కాని ఒక్క పూవు లేదు. సుజాత ఆశ్చర్య పోయి "ఏమిటండోయ్, వూరకరారు మహాత్ములు" అంటూ పలుకరించింది.

సుజాత తల్లివచ్చి "గులాబిపూవెందు కయ్యా, మీ అమ్మగారు గులకందచేస్తున్నారా ?" అంది. "జిడ్డు– ఖర్మ కాలి యిక్కడికొచ్చాం" అనుకున్నాడు గోపాల్. గోవిందు క్లుప్తంగా వివరించాడు. సుజాత లోపలికెళ్ళి ఫ్లవరు వేజులో అమర్చిన రెమ్మలున్న గులాబి పువ్వు తీసుకువచ్చి గోవిందుకిచ్చింది.

"ఉండు– ఈ బంకునుంచి ఏబంకుకెళ్ళాలి? ఎన్ని బంకులు తిరగాలిట్లా? ఏమిస్తారు ఫస్టు ప్రయిజు ?" అనడుగుతోంది సుజాత తల్లి. జవాబు చెప్పకుండానే ఉడాయించారు అన్నదమ్ములు. బృందావన మోటారు వర్క్సుకు వెళ్ళారు.

అక్కడ ఎవరో అంటున్నారు ఇంకొకరితో "కాంచన కరక్టేనయ్యా కాని నేను తీసికెళ్ళిన కాయితంలో కాంచన పక్కన రామారావు వున్నాడు. దాంతో తప్పువేసాడు" గోవిందు గబగబా సినిమా పత్రికలోంచి కాంచన బొమ్మ చించి అన్న చేతికిచ్చాడు. గోపాల్ చెక్‌ఫారం, వస్తువులు పరిశీలకుని కిచ్చాడు. కేలండరుకు తప్పువేసి తక్కిన నాలు రైట్ అంటూ టిక్ చేసాడాయన. గోపాల్ తెల్లబోయి చూస్తే కేలండరు 1968 సంవత్సరానిది. గోవిందు విసుక్కుని "నిరుటి డైరీలోంచి చింపలేదా ?" అన్నాడు. పాత డైరీ లోనే చింపాను" అన్నాడు గోపాల్. "కొన్ని డైరీల్లో కరెంటు ఇయర్ కాకుండా గడచిన సంవత్సరం, రాబోయే సంవత్సరపు కేలండర్లు యిస్తాడు. చూసు

నక్కర్లా, అనవసరంగా ఒకటితక్కు యుంది" అని ఐనుక్కున్నాడు గోవిందు. ఈ వాదులాడుకునే సహోదరులను చూస్తూ మేనేజరు 'తర్వాతి లిస్టు తీసుకోండి' అన్నాడు.

లిస్టు తీసుకు చదివారు.

1. దాని మొదటి అక్షరం, ఐర్లండు రాజధాని మొదటి అక్షరం. నిప్పుకోడి మొదటి అక్షరం, దాని రెండో అక్షరం. ఉంగరానికి, దానికిమూడో అక్షరం ఒక్కటే దాని నాలుగో అక్షరం తాళంలోనూ, తాళం చెవిలోనూ వుంది. ఏనుగు కోడి గుడ్లు తినే బలిసిందా? రెంటికీ దగ్గరే దాని ఐదోఅక్షరం. దాని చివర, పూవ్వ వానికి మొదలు.

తెలిసేవుంటుందదేమిటో! తెలుగులో చెప్పండి దాని పేరు, సిగ్గుపడకండి, పెద్ద పెద్ద వాళ్ళే పట్టుకున్నారు దాని కాళ్ళు!

2. నెయ్యి, వెన్న ఏది బరువో – అది కొంచెం.

3. కలం కారి దుప్పటి

4. అడివి బాపిరాజు నవల

5. నిరుడు పుష్కరం వచ్చిన నది పేరు.

ఐర్లెండు రాజధాని "డబ్లిన్" అన్నాడు గోవిందు. "సరిగ్గా తెలుసా యింటికెళ్ళి ఎట్లాస్ చూద్దామా" అన్నాడు గోపాల్. "నీ సంగతి నీకే తెలియాలిగాని, నేను మాత్రం అంత మక్కుకాదు" అన్నాడు గోవిందు.

ఐదు నిముషాలు ఆ సమస్యతో కుస్తీ పట్టి "డాంకీ" కదూ అన్నాడు గోపాల్. "అనవసరంగా బుర్ర పాడు చేసుకున్నాం, అసలు క్లూ ఆఖరునే యిచ్చాడు. సరే రాసుకో కాయితంమీద గాడిదని" అన్నాడు గోవిందు. నెయ్యి – వెన్న – నెయ్యే బరువు. నేతికోసం యింటికి వెళ్ళారు. "కాస్త నెయ్యి దేంట్లో అయినా వేసివ్వు" అన్నాడు గోపాల్ భార్యతో. "చుట్టు మొచ్చి అవసరం వచ్చినా బజారెల్లి నెయ్యి కొనడం నామోషీ, యిప్పుడు మోసికెళ్ళచ్చు నేతి చెంబు" అంది వాణి.

"నిజంగానే, నేతి చెంబు ఇస్తే వేంటి వదినా, ఖాళీ స్నో సీసాలో కాస్తంత పేరిన నెయ్యి వేసివ్వు" అంది పాప. "కలంకారి దుప్పటి" అన్నాడు గోవిందు. "అవెక్కడుంటాయి మనింట్లో, మీకు బొంబాయి ప్రింట్లు ఇష్టం. మీ అన్నగారు "బిన్ షెక్సు" ప్రియులు. దోవలో దొరడ వాళ్ళ కొట్లో కొనండి ఒకటి. పెట్రోలు బంకువాడి పుణ్యాన ఒక మంచి వస్తువు కొంటారు!" అంది వాణి. "అడివి బాపిరాజు నవలేమైనా వుందా ఇంట్లో" అన్నాడు గోపాల్.



"అటువంటి పుస్తకాలు లైబ్రరీల్లో వుంటాయి కానియిళ్ళల్లో వుంటాయా ఎక్కడైనా? ఎన్నాళ్ళబట్టీ చెప్తున్నాను అన్నదమ్ములకు లైబ్రరీలో మెంబర్లుగా చేరి వారంవారం పుస్తకాలు తెచ్చిపెట్టండని" అంది వాణి.

"ఉండన్నయ్యా, నా పుట్టినరోజుకు నా ఫ్రెండిచ్చింది హిమబిందువుంది, తీసికెళ్ళు" అంది పాప. వాణి లోపలకు వెళ్లి పాపతో "తెలివే! యీ వేడిలో లైబ్రరీలో మెంబర్లయేవారు, చెడగొట్టావు ఛాన్సు" అంది. గోపాల్ "అమ్మా నిరుడు పుష్కరం ఏ నదికి వచ్చిందో తెలుసా?" అన్నాడు. "అం తెలియకేం? నిరుడు గోదావరి పుష్కరాలకు వెళ్తానని ఎంతడిగినా పంపించావు కాదుగా" అంది కాంతమ్మ.

"సరే అన్నయ్యా, గోదావరి అన్సరు వ్రాసుకో. ఇక పద పోదాం. అమ్మ యిప్పుడప్పుడే ఆపదు" అన్నాడు గోవిందు. ఇద్దరూ స్కూటరెక్కి సర్కిల్ పేట కనకదుర్గా సర్వీసు స్టేషనుకు వెళ్ళారు. అక్కడి పరిశీలకుడు వస్తువులు చూసి అన్నీ రైటంటూ టిక్ చేసి మూడో లిస్టు యిచ్చాడు. తిరిగి వస్తుంటే గోవిందు క్లాసుమేటు రాజారావు "బేసిర్ నవల దొరికిందా?" అన్నాడు. "ఆ" అన్నాడు గోవిందు. "మీ పని అయిపోయిందిగా నాకివ్వండి కాస్త" అన్నాడు రాజారావు.

ఇష్టం లేకపోయినా తప్పనిసరిగా పుస్తకం యిచ్చి అది మా సిస్టర్ హోయ్. జాగ్రత్తగా తెచ్చియ్యి రేపు కాలేజికి" అన్నాడు గోవిందు. రాజారావు ఆశ్చర్యంగా "హిమబిందు" ఏమి టోయ్ వాళ్ళడిగింది బాపిరాజుగా?" అన్నాడు. "బాపిరాజు రచయితపేరు" అన్నాడు గోవిందు. "అరిసీ, నేను యువజన సర్క్యులేషన్ లైబ్రరీలో బాపిరాజు నవలని అడిగితే లేదన్నారు" అన్నాడు రాజారావు. గోపాల్‌కు చిరాకేసింది. "నువు మాట్లాడుతూ వుంటావా, నేను వెళ్లిరానా?" అన్నాడు తమ్ముడితో. "వస్తానోయ్, పుస్తకం జాగ్రత్త, రేపుమర్చి పోకుండా తీసుకురా" అని స్కూటరెక్కాడు గోవిందు.

"అంత రూడ్‌గా మాట్లాడితే అవతలి మనిషిఏమనుకుంటాడు" అన్నాడుఅన్నతో. గోపాల్ మాట్లాడలేదు. లిస్టుచదివారిద్దరూ

1. కొండపల్లి బొమ్మ
2. జిల్లేడు గింజ దూదితో సహా
3. "పాల మనసులు" చిత్రం 'శత దినోత్సవం చేసుకున్న తేదీ.
4. ఏక వీర నవలలో కథానాయిక పేరు
5. సినీవాలి.

"ఇంటి కెళ్దాం" అన్నాడు గోవిందు. మంచినీళ్ళ గ్లాసులతో స్వాగతమిచ్చింది చెల్లెలు. గ్లాసు అందుకుంటూ "కొండపల్లి బొమ్మ వుందా మనింట్లో" అన్నాడు గోవిందు "అదేం బొమ్మో నాకుతెలీదు. బొమ్మలన్నీ అల్మారులో వున్నాయి. చూసుకోండి" అంది పాప.

"దాని సంగతి మేం చూసుకుంటాం" గాని, జిల్లేడు గింజ కావాలి దూదితో సహా. పెద్ద బాటనీ స్టూడెంటువుగా తెచ్చి పెట్టుమరి" అన్నాడు గోవిందు. "జిల్లేడు గింజ ఎక్కడ దొర్కుతుం దిప్పుడు" అంది పాప. వెంటనే ఏదో గుర్తుకు వచ్చి వెనక దొడ్లోకి పరిగెత్తింది. గోరింత చెట్టు ప్రక్కనే ఒక జిల్లేడు మొక్క వుంది. "ఇంటి వెనక జిల్లేడు మంచిది కాదురా, పీకిపారేయి" అన్ని నెల్లాళ్ళుగా పాలేరుకు చెప్తోంది కాంతమ్మ. వాడికి తీరలేదు. జిల్లేడికాయ ఒకటి ఎండి పగలడానికి సిద్ధంగా వుంది. పాప దాన్ని తుంచుకు వెళ్లి, తన

పాఠకులకు

# దీపావళి శుభాకాంక్షలు

# ఏషియాటిక్ ట్రేడర్స్ (రిజిష్టర్డు)

హెడ్ ఆఫీసు :
కాంగ్రెస్ ఆఫీస్ రోడ్,
**విజయవాడ-2**
ఫోన్ : నెం. 6365

బ్రాంచి :
సుల్తాన్ బజార్,
**హైదరాబాదు-1**
ఫోన్ : నెం. 42137

డిస్ట్రిబ్యూటర్స్ :

**యాబట్ లేబరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : బొంబాయి-1**

**డాల్ఫిన్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ : కలకత్తా-20**

**జాన్సన్ అండ్ జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ : బొంబాయి-26**

డిసెక్షన్ బాక్సులో వున్న త్తులు తీసి డిసెక్షన్ ప్రారంభించిం ి. కాయ చీల్చి జాగ్రత్తగా నాలు ు గింజలు దూదితోసహా తీసి అన్న కిచ్చిందది.

'వాణీ, ఏక వీరలో నా యక పేరు తెలుసా" అన్నాడు గోపాల్ వాణి ఫక్కున నవ్వింది. గోవిం నొచ్చు కుంటూ "వచ్చిన నవ్వడానికి రే. నువ్వు దగడానికి సరే, ఏకవీరలో హీరోయిన్ ఏకవీర్, వ్రాసుకో ఆన్సర్ అన్నాడు. "అమ్మా మనింట్లో కొండప ి బొమ్మ లున్నయ్యా" అనడిగాడు గోపాల్. ఎప్పుడో మా చిన్నతనంలో వుండేవి కొండపల్లి బొమ్మలు, ఏక్క పల్లి బొమ్మలు. ఇప్పుడెక్కడ దొ ుకుతాయి. ఇవాళా రేపూ ఏ యింట్లో చూచినా ప్లాస్టిక్ బొమ్మలు, ప్లాస్టర్ బొమ్మ లూనూ!" అంది కాంతమ్మ.

'మనింవుట్లొన్న కలుగీత బొమ్మ కొండపల్లి దే అత్తయ " అంది వాణి "ఔనౌను - నా బొమ ్లో అదొ క్కటి మిగిలి పోయినట్టు ది ఎన్ని బొమ్మలు విరగ్గొట్టారు పిల్ ు. దశావ తారాలు ఎంత ముచ్చటగా ండేవి ?" అంది కాంతమ్మ- ఆ బొమ్మ ుకొచ్చిం కత్తె కిచ్చింది వాణి. "ప ుమనసులు విడుదలైన తేదీ తెలుసునా ?" అన్నాడు గోపాల్.

'ఎప్పుడు విడుదలయితేనే శతదినో త్సవం చేసుకున్న తేదీ కదా ావాలి ? జవాబు చెప్తాను రాసుకో తెలుగు దేశంలో క్లాసు సినిమాలు న ురరోజులు ఆడవు' అన్నాడు గోవిందు. ఇ ా మిగిలిం దల్లా సినీవాలి. "అంటే ఏమి ో, ఏదో క్రొత్త సినిమా పత్రికయి ంటుంది" అన్నాడు గోపాల్. "వదినా ! ీ మధ్య వటిల్స్ పంపుతున్నట్లున్నారు తెలుగు డిక్షనరీలేదూ మీ దగ్గర !" న్నాడు గోవిందు.

'ఔనౌను. వరంగల్లు ్ర స్వర్డ్సుకు అథారిటీ అంటూ శబ్దార్థ చ ద్రిక కొని పెంచావు నా చేత, పట్టుకురా చూద్దాం" అన్నాడు గోపాల్. నిఘం ు చూస్తే చంద్రకళ కానవచ్చేది అమా ాస్య' అని వుంది. 'అబ్సర్డ్' అన్నాడు గో ిందు.

"దాంట్లో వుంది రాసుకుంటే సరి" అంది వాణి అప్పుడే గోపాల్ స్నేహి తుడు సత్యం వచ్చాడు. లిస్టు చూసి "సినీవాలి" అంటే ఆరుద్ర పుస్తకమండీ. కావాలంటే నా దగ్గర వుంది" అన్నాడు సాహిత్యప్రియుడు సత్యం. "స్కూటర్ మీదే వచ్చావా" అడిగాడు గోపాల్.

"ఔనన్నాడు సత్యం. "పదముందు మీ యింటికి, ఆ పుస్తకం యివ్వు. తర్వాత మాట్లాడుకుందాం" అన్నాడు గోపాల్. చింతగుంటపాలెంలో సత్యం యింటికి వెళ్లి పుస్తకం తీసుకుని ఫ్రెంచి పేట విల్సన్ పెట్రోలు బంకుకు వెళ్ళారు. అక్కడున్న పరిశీలకుడు సామాన్లన్నీ చూసి నాలుక్కుమాత్రం రైట్ వేసి సినీ వాలికి తప్పువేశాడు. గోపాల్ తెల్ల బోయి అదేమిటన్నాడు. "నిఘంటు చూడకపోయారా" అన్నాడు పరిశీలకుడు. గోపాల్ చప్పున జేబులో కాయితం తీసి సబ్ మిట్ చేశాడు,

"ఇది ముందు చూపించ లేదు గదండీ తప్పు తప్పే !" అంటూ చివరిలిస్టు ఇచ్చాడు. "నా ఫ్రెండుకు యేమీ తెలీ దనివెక్కిరించావే, నీఫ్రెండుకు అతితెలివి. మనపనిపాడు చేశాడు. ఎక్కడిచింతగుంట పాలెంఅనవసరంగా ఎంతదూరం వెళ్ళాం, ఎంత టైము వేస్టు" అన్నాడు గోవిందు. "సరేలేవోయ్, చదివావు పంచాంగం, ముందీ లిస్టు చూడు, యిదే చివరది" అన్నాడు గోపాల్. ఇద్దరూ చదివారు.

1. ఈ బంకులో రెండు లీటర్లకు పెట్రోలు బిల్లు.
2. మహాప్రస్థానం రచయిత పేరు.
3. సిటీబస్సు టికెట్.
4. కేక్టస్
5. బ్రతికున్న తూనీగ.

"ఇంకా ఈ బంకులో కెవరూ రాలేదు, ముందు పెట్రోలు పోయించు కుందాం" అన్నాడుగోపాల్. "అంతావచ్చి వెళ్లిపోయారేమో" అన్నాడు గోవిందు. పెట్రోలు నింపుకుని, "చిలకలపూడి రోడ్డు కెళ్దాం, సిటీ బస్సు రూటు" అన్నాడు గోవిందు. సిటీ బస్సు కనిపించింది. స్కూటర్ ఆపి "ఎక్కి వచ్చేబస్సుస్టాపులో దిగు, నేను వచ్చి ఎక్కించుకుంటాను" అన్నాడు గోపాల్. "ఎందుకూ, దిగే వాళ్ళని అడిగితేసరి" అన్నాడు గోవిందు.

ఆ స్టాపులో ఒక్కాయన మాత్రం దిగాడు. బస్సు వెళ్ళిపోయింది గోవిందు టికెట్టు అడిగాడాయన్ని "లేదండీ బస్సు లోనే పారేశాను" అన్నాడాయన. "పది పైసలకు పీనాసితనం నీకు. నేను చెప్పి నట్లు చేస్తే పోలా ?" అన్నాడు గోపాల్. స్కూటరు బస్సు వెనక పరుగుపెట్టింది. బస్సు ఆగింది.

"ఎక్కు ఎక్కు" అన్నాడు గోపాల్ తమ్ముణ్ణి. దిగేమనిషిని "టికెట్టుందా" అనడిగాడుగోవిందు. "ఎందుకండీ ఇదిగో" అన్నాడతను. టికెట్టు తీసుకుని స్కూటు రెక్కాడు గోవిందు. కేక్టసు అంటే అర్థంకాలేదిద్దరికీ. కాలేజి మేట్ ప్రభాకర్ యిల్లు కని పించేసరికి స్కూటర్ ఆపి యింటోకి వెళ్ళారు. ప్రభా కర్‌నడిగి డిక్షనరీ తీసుకు చూచారు." ఒక విధమైన ముళ్లుగల మొక్క" అని వుంది. ముల్లులో రకాలేమిటి గుచ్చుకునేదల్లా ముల్లే' అన్నాడు గోపాల్. వాళ్ళ వాకిట్లో వారగా కనడ్డవ ముల్లు గోరంటు మొక్క నుంచి ఒక కొమ్మ విరుచుకుని బయలు దేరారు. "తూనీగ తూనీగ" అన్నాడు గోపాల్.

గోవిందు గాలిలో నాలుగు ప్రక్కలా చూసి "లాభంలేదు - యీ వెదర్‌లో తూనీగ చస్తే దొరకదు, ఒకటి తప్పయినా సరే త్వరగా వెళ్దాం" అన్నాడు గోవిందు. "అంతే నంటావా ?" అన్నాడు గోపాల్, ఇద్దరూ జిల్లా పరిషత్ ఆఫీసు దగ్గరున్న శ్రీ సీతారామాంజనేయ పెట్రోలు స్టేషన్‌కు వెళ్ళారు. అప్పటికే పదికార్లు నాలుగు స్కూటర్లు వచ్చి వున్నాయక్కడ. వాళ్ళ ఆశలడుగంటాయి. చెక్ లిస్టు చూసి మూడింటికి రైటువేసి మొత్తం పదవాళ్ళు. చేరిన టైము 5-40 అని వ్రాసి, సంతకం చేసి, ఆ కాయితం జడ్జి లకు పంపబడింది.

సోదరులు చిమటలు తుడుచుకుంటూ స్కూటర్ ప్రక్కగా ఆపి, మైదానంలో వేసిన కుర్చీల్లో కూలబడ్డారు. అరుగంటలయ్యేసరికి కార్లు, మోటారు సైకిళ్ళు అన్నీ వచ్చి చేరాయి. వేదిక మీద ఎవరో వచ్చి "ఇంకొక పది నిముషాల్లో గెలిచినవారి పేర్లు చదవబడును. బహుమతిప్రదానం సరిగ్గా అరున్నరకు కలెక్టరుగారు చేస్తారు. పోటీలో పాల్గొన్న వారందరికి మా కృతజ్ఞతలు. సభికులందరూ కూర్చొనవలయును" అన్నాడు మైకులో.

తర్వాత పావు గంటకు విజేతల పేర్లు చదివారు. కార్లపోటీలో మొదటి బహుమతి బాంకు ఏజంటు కొడుకు జగన్నాధానికివచ్చింది. స్కూటరు, మోటారు సైకిళ్ళపోటీలో ఫస్టుప్రయిజు జగన్నాధం బావమరిది రాధాకృష్ణకు వచ్చింది. అంతా ఆశ్చర్యపోయారు. సభలో గుసగుసలు మొదలయ్యాయి.

స్కూటర్ల పోటీలో కన్సొలేషన్ బహుమతి గోపాలానికి వచ్చింది. బహుమతి వచ్చిన సరదా, రాని ఏడుపూ రెండూ లేకుండాపోయాయి అన్నదమ్ములకు. ఒక్కసారిగా కార్లు, స్కూటర్లు బయలుదేరిన చప్పుడయింది. ఎవరో ఆదరాబాదరా వేదిక మీదకొచ్చి మైకులో "ఇంకొక్క అరగంటలో బహుమతి ప్రదానం జరుగుతుంది. అందరు చివరి :కూ వుండ ప్రార్ధన" అన్నాడు.

ఒక ప్రయిజురాని కారు మనిషి ప్రక్కా కునతో అంటున్నాడు "సరదాగా ని, బహుమతి కోసం పాల్గొంటామటు. డీ పోటీల్లో? ప్రయిజు రాలేదని మధ్యల వెళ్ళిపోవడం ఎంత సిల్లీ?" ఎటో త్తున్న రంగనాథం గోపాల్‌ను చూసి యుత్తానికి ఏదో ప్రయిజునువ్వా కొ ట్టేస వు" అంటూ గోపాల్‌ను పల్కరించాడ మాటలు పొడిగిస్తూ "అసలు కథ తె సిందా, ఆ లిస్టలు స్టెన్సిల్ చేసిన పిస్టుకు వంద రూపాయలు లంచం ట్టాడట జగన్నాధం నిన్ననే. రాత్రికి త్రి పామర్రుకు ట్రంక్‌కాల్ చేసి వమరిదిని స్కూటరు వేసుకు రమ్మనా ్టు. పచారుకొట్లో సామాను కొన్నట్లు లిస్టు ప్రకారం నిన్ననే వస్తువులన్ని సే రించుకున్నారట. బావమరుదులిద్దరూ ంద రూపాయలకు ట్రాన్సిస్టర్, టేబిల్‌ఫే న్ కొట్టేసారు" అన్నాడు.

అంత యింకెవరో తెలిసినవాళ్లు కనబడి వాళ్ళ దగ్గరకెళ్ళాడు రంగనాధం. ర్వాత కాసేపటికి రాధాకృష్ణ ఆ వైపు వచ్చాడు. గోవిందు అతన్నెరుగు నవ్వుతూ "హాలోకంగ్రాచ్యులేషన్స్" న్నాడు గోవిందు. "థాంక్స్" సరదా తా చచ్చిపోయిందండీ. ఏదో కుంభకో జరిగిందంటూ గాసిప్ విన్నారా ఎందుకు పార్టిసిపేట్ చేశానా అనుకుంటున్నాను" అన్నాడు రాధాకృష్ణ. అతడెళ్లిపోగానే గోపాల్ "రాధాకృష్ణను చూస్తే రంగనాథం చెప్పింది కట్టుకథ అనిపిస్తోంది కదూ" అన్నాడు తమ్ముడితో. "నా కనిపించడంలేదు. బావా బావమర్దులు మొదటిబహుమతులు గెల్చుకోడం, బ్రతికున్నకూనీగ తెచ్చింది వాళ్ళిద్దరేనుట! రంగనాథం కథే నిజమై వుంటుంది" అన్నాడు గోవిందు.

ఏడు గంటలకు బహుమతిగా వచ్చిన టేబిల్ లైటును తీసుకుని యిల్లు చేరారు అపూర్వ సహోదరులు. ఇంటికి రాగానే లైటు ఖరీదు ఒకరు పాతిక రూపాయలంటే, ఇంకొకరు ఇరవై అని, మరొకరు ముప్ఫై అనీ తర్జన భర్జనలు జరిపారు. రాత్రి ఎక్కడా గాలిలేదు. మనుమడి ఏడుపు విని కాంతమ్మ "ఎందుకు వాణీ బాబు గుక్కపట్టాడు? తీసుకురా సముదాయించి యిస్తాను" అంది.

వాణి కొడుకుని అత్తగారి కిస్తూ "గదిలో ఫాన్ చెడిపోయి నెలయింది అత్తయ్యా. బాగు చేయించమంటే ట్రెషర్‌హంట్‌లో, టేబిల్‌ఫాన్ ఫస్టు ప్రయిజంటూ వినిపించుకున్నారుకాదు. ఫాన్ లేకపోతే వీడు నిద్రపోడు" అంది. "వేట సరదా తీరిందిగా, రేపు చేయిస్తాడులే ఫాన్ రిపేరు" అంది కాంతమ్మ.

●●●